# కొర్ర

తేలికపాటి ఎర్ర చల్కా నేలల్లో అతి తక్కువ వర్షపాతం నమోదయ్యే ప్రాంతాలలో కొర్ర పంటను సాగు చేసుకొని అధిక దిగుబడులు సాధించవచ్చు.

**విత్తే సమయము :** ఖరీఫ్‌లో జూన్ రెండవ వారం నుండి జూలై చివరి వారం వరకు విత్తుకోవచ్చు. వేసవిలో జనవరి రెండవ పక్షం లోపు విత్తుకోవాలి.

**నేలలు :** తేలికపాటి ఎర్ర చల్కానేలలు, నల్లరేగడి నేలలు మరియు మురుగు నీటి పారుదల సౌకర్యం గల నేలలు అనుకూలమైనవి.

**విత్తన మోతాదు :** ఎకరాకు 2.0 కిలోలు

**విత్తే పద్ధతి :** విత్తే ముందు 1:3 నిష్పత్తిలో విత్తనం మరియు సన్నని ఇసుక కలుపుకొని వరుసల మధ్య 30 సెం.మీ., మొక్కల మధ్య 10 సెం.మీ. దూరంలో గొర్రుతో విత్తుకోవాలి.

**ఎరువులు :** ఎకరాకు 3-4 టన్నుల పశువుల ఎరువు వేసి ఆఖరు దుక్కిలో కలియదున్నాలి. ఎకరాకు 8 కిలోల నత్రజని, 8 కిలోల భాస్వరం నిచ్చే ఎరువులను విత్తేటప్పుడు వేయాలి. విత్తిన 30-35 రోజుల దశలో మరో 8 కిలోల నత్రజనినిచ్చే ఎరువును పై పాటుగా వేయాలి.

**అంతర పంటలు :** కొర్ర : కంది/సోయాచిక్కుడు - 5:1 నిష్పత్తి

**కలుపు నివారణ, అంతరకృషి :** విత్తిన 30 రోజుల వరకు పంటలో కలుపు లేకుండా అంతర సేద్యం చేయాలి.

**సస్యరక్షణ :**

**గులాబి రంగు పురుగు :** లార్వాలు మొవ్వుని తొలచి తినడం వలన మొవ్వు చనిపోతుంది. దీని నివారణకు 2.5 మి.లీ క్లోరిపైరిఫాస్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**వెర్రి కంకి తెగులు :** తేమతో కూడిన వాతావరణంలో ఆకుల అడుగున బూజు లాంటి శిలీంధ్రం పెరుగుదల కనిపిస్తుంది. మొక్క నుండి బయటకు వచ్చిన కంకులు ఆకుపచ్చని ఆకుల మాదిరిగా మారతాయి. దీని నివారణకు 1గ్రా. మెటలాక్సిల్ 35 డబ్ల్యుఎస్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**రకాలు :**

| రకం | ఋతువు | పంటకాలం (రోజులు) | దిగుబడి (క్వింటాళ్ళు/ ఎకరానికి) | గుణగణాలు |
|---|---|---|---|---|
| సూర్య నంది | ఖరీఫ్ వేసవి | 75-80 | 10-12 | అగ్గి తెగులు మరియు వెర్రి కంకి తెగులును తట్టుకుంటుంది. వివిధ పంటల క్రమములో పండించుటకు అనుకూలం. |
| ఎస్.ఐ.ఏ-3156 | ఖరీఫ్ | 85-90 | 10-12 | అధిక దిగుబడినిచ్చే రకం. వెర్రి కంకి తెగులును తట్టుకుంటుంది. |
| ఎస్.ఐ.ఏ-3085 | ఖరీఫ్ వేసవి | 75-80 | 8-10 | నీటి ఎద్దడిని మరియు అగ్గి తెగులును తట్టుకుంటుంది. |

**కొర్ర సాగుపై మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నెం. 8008404874**